# సమాధి

నుదుటిపైనుంచి కారుతున్న చెమటను ముంజేతులతో తుడుచుకుంటూ ఎదురింటి డాబా మీదున్న పిట్ట గోడపై తడిపి ఆరేసిన ఎర్రగౌనుని చూసింది మంగ. గాలికి కదులుతున్న గౌను చేతులు తనని రారమ్మని పిలుస్తున్నట్లనిపిస్తే ఆమె మనసు కళ్లెం తెగిన గుర్రంలా అటు పరుగులు తీస్తోంది. చేతనున్న



బెండాళం క్రిష్ణారావు

దుక్కతో కొబ్బరి డొక్కపై కొడ్తూ ఆమె మరోసారి చూసిందా గౌను వైపు. ఆమె హృదయం కలుక్కుమంది. ఒక కాకి ఆ గౌను ప్రక్కనే నిల్చొని ఉంది. తనకన్నా ఆ కాకే ఆ గౌనుకి దగ్గర్లో ఉన్నందుకు ఆమె మనసు ఈర్ష్యతో మూలిగింది.

మంగకు పన్నెండేళ్లకు మించి ఉండవు. కానీ గుండెలో మాత్రం వయసుకు మించిన కోరికలున్నాయి. అప్పుడప్పుడూ అలాంటివి కొన్నామెను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయి. అలాంటిదే ఈ ఎర్రగౌను తొడుక్కోవాలనుకున్న కోరిక కూడా. ఈ కోరిక మంగకు కలగడానికి ప్రేరకులెవరో తెలుసుకోవాలంటే మనమూ ఆమెతో పాటు ఓ మూడు రోజులు వెనక్కువెళ్లాలి.

★ ★ ★

మూడు రోజుల క్రితం...

లక్ష్మి థియేటర్‌లో లోక్లాసులో కూర్చొన్న మంగకు తెరమీద ఎవరూ కన్పించడంలేదు. హీరోయిన్ వేసుకున్న ఎర్రగౌను తప్ప. తనకూ అలాంటి గౌనుంటే ఎంత బాగుంటుందో అనుకుంది. అప్పట్నుంచీ ఆమె మనసులో అలాంటి గౌను వేసుకోవాలన్న కోరిక బలంగా నాటుకుపోయింది.

"అయ్యా! ఈ దీపాలామాసకి నాకు ఎర్రటి గౌను కుట్టించయ్యా!!" అని తండ్రినడిగితే "నీకెందుకలాంటి షోకులు, అదొక్కటే తక్కువైంది... అయినా ఇక్కడేమీ చేతిలో పైసలు డాన్సాడడం లేదు" అనడంతో ఆమె ఊహలకు చుక్కెదురైంది.

మంగ తండ్రి పెద్ద ఉద్యోగో, వ్యాపారో, రాజకీయ నాయకుడో, సినీస్టారో కాదు... కోరినవన్నీ చేసిపెట్టడానికి. సామిల్లులో రోజు కూలికి పనిచేసే శ్రమజీవి. తెచ్చిన దాంట్లో వాడి తాగుడుకి సగం, మిగిలిన సగం ఇంట్లో ఖర్చులకే సరిపోదు.

★ ★ ★

మంగకి తన కోరిక సగం తీరినట్లే అన్పించింది. ఎదుటిమేడింట్లో ఉంటున్న రేఖ ఎర్రగౌనులో కన్పించేసరికి. మంగ ప్రతీరోజూ ఉదయం వాళ్లింటికెళ్తుంది. ఆ అమ్మాయితో కాలక్షేపానికి కాదు. రేఖ తల్లి లలితమ్మ ఇచ్చిన అంట్లు తోమడానికి. రేఖది ఇంచు మించుగా మంగ వయసే. అయినప్పటికీ ఏపుగా పెరగడంవల్ల మంగకన్నా పెద్దదిలా అన్పిస్తుంది. రేఖకు చాలని పాత బట్టలు లలితమ్మ మంగకే ఇస్తుంటుంది అప్పుడప్పుడూ. అందుకే మంగలో ఓ చిన్న ఆశ.

దానిని తర్వాత తనకే వాళ్లిస్తారన్న సమాధానంతో సరిపెట్టుకున్నప్పటికీ ఆ గౌను కన్పించేసరికి నరాల్లో ఉన్న రక్తమంతా గుండెలోకి చేరి, మనసుని మారాం చేయిస్తోంది దానికోసం.

ఒకరోజు...

లలితమ్మ ఇస్త్రీ చేస్తున్న ఆ గౌనుని చూస్తూ "అమ్మగారూ! అదెంతుంటుంది?" అని ప్రశ్నించింది మంగ. ఆమె అటూ ఇటూ చూస్తూ "ఏమి

"చపాతీలు రెడీ చేయమన్నాను... ఆ పిండిముద్దపెట్టి నన్ను కొట్టాడు" అంది సుబ్బలక్ష్మి కోర్టులో...

"తప్పుకాదుటయ్యా... పిండితో కొడతారా ఎవరైనా?... అప్పడాలకర్ర ఏమయిందీ?" అడిగాడు జడ్జి తల తడుముకుంటూ, తన భార్యని గుర్తుకు తెచ్చుకుంటూ.




టే" అని విసుక్కుంది.

"అదే మీరు ఇస్త్రీ చేస్తున్న ఎర్ర గౌను"

"ఓ ఇదా నాలుగొందలు" మంగకి ఒక్క సారి గుండాగినంత పనైంది" అమ్మో! నాలుగొందల రూపాయలా" అనుకుంది. ఒక సందర్భంలో రేఖతో కూడా "అమ్మాయిగారూ! నాకెప్పట్నుంచో ఎర్రటి గౌనేసుకోవాలని చాలా ఇదిగా ఉంది. మీకిరుకైపోతే నాకిచ్చేయండి" అంది.

★ ★ ★

ఆదివారం ఉదయం 8 గంటలు...

లలితమ్మ గారింటి పెరట్లో హడావిడిగా అంట్లు తోముతోంది మంగ. టీ.వీ. సీరియల్‌కి అందకపోతానన్న గాబరాతో.

ఆ పక్కనేఉన్న ఖాళీస్థలంలో తన ఫ్రెండ్‌తో షటిల్ ఆడుతోంది రేఖ. ఆమె ఫ్రెండ్ కొట్టిన దెబ్బకు ఆ కాక్ రోడ్డుపైకి ఎగిరిపడింది.

రేఖ మంగవైపు తిరిగి "ఒసే మంగా! ఆ కాక్‌ను తెచ్చిపెట్టవే" అంది. "ఉండండమ్మాయి గారూ ఈ అంట్లు తోమేసినాక వెళ్తాను" అని బదులిచ్చింది మంగ.

"ఆట మధ్యలో ఆగిపోయిందే - ఇప్పుడు కాక్ తెచ్చిపెడ్తే నీవు మొన్న అడిగిన ఎర్రగౌను ఇస్తాను" అని ఆశ చూపించింది.

మంగ తన కోరిక ఫలిస్తోందన్న ఆత్రంలో చేతుల్ని కడుక్కుని రోడ్డువైపు పరుగెత్తింది.

మంగ కళ్ల ముందు ఎర్రగౌనే కదలాడుతోంది. అందుకేనేమో ఎదురుగా దూసుకొచ్చిన లారీని చూడలేకపోయింది. ఫలితంగా - ఒక పెద్దకేక... రక్తపుమడుగులో మంగ.

ఆమె తొడుకున్న తెల్లని గౌను ఎరుపు రంగులోకి మారిపోయింది. ●